COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది: 28 ఫిబ్రవరి, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : రిటైర్డ్ యూనివర్సిటీ ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాలు, పెన్షన్ చెల్లింపుల గురించి...**

**ఆర్యా,**

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ యూనివర్సిటీలలో పదవీ విరమణ చేసిన అధ్యాపకులు, ఉద్యోగులు, వర్కర్లు సుమారు 150 మంది తమ పెన్షనరీ బెనిఫిట్స్ కోసం ఆందోళన చెందుతున్నారు. పదవీ విరమణ పొందినవారు ఒకటి, రెండు నెలల్లో తమ సొమ్ము చేతికందుతుందని ఆశిస్తారు. 2020 జనవరిలో రిటైర్ అయిన యూనివర్సిటీ ఉద్యోగులు, వర్కర్లకు ఇంతవరకూ వారి గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌కాష్‌మెంట్, కమ్యుటేషన్ బెనిఫిట్స్ అందలేదు.

పిల్లల భవిష్యత్తు, కుటుంబ అవసరాల కోసం ఆదరువుగా ఉంటుందని ఎదురు చూసిన వారికి నిరాశే మిగిలింది. కరోనా కష్ట సమయంలో కూడా ఎటువంటి ఆదాయం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. బెనిఫిట్స్ పొందిన వారికి పెన్షన్ సకాలంలో చెల్లించడం లేదు. రెగ్యులర్‌గా కాకుండా నెలల తరబడి ఆలస్యం చేస్తున్నారు. వయసు మళ్ళినవారు మరో ఆదాయ మార్గం వెతుక్కునే అవకాశం కూడా లేక కుదేలవుతున్నారు.

కనుక వారి బెనిఫిట్స్ తక్షణం రిలీజ్ చేసేలా అధికారులకు ఆదేశాలివ్వాలని మిమ్ములను కోరుతున్నాను. పెన్షన్‌లు రెగ్యులర్‌గా, సకాలంలో చెల్లించేందుకు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి